

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 179 | ఎడిటర్ : బరిగెల శివ | సోమవారం 26, మే 2025 | పేజీలు 4 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్

# కసాయి కల్చర్ కమ్మనిదాయే..



చెదిరిపోతున్న యువత జీవితాలకు వ్యసనాలే కారణమని డాక్టర్ బరిగెల శివ వాక్యానించారు. బాధ్యతాయుతమైన జీవితాలకు అలవాటు పడాల్సిన యువత అదుపుతప్పి జీవిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. స్వతహాగా ఎదుగుతున్న యువత దేశానికి ఆదర్శమన్నారు. కష్టమోరుస్తున్న తల్లిదండ్రులకు కనీసం బాసటగా నిలువలేక పోతున్నారని బాధపడ్డారు. కట్టుదిట్టమైన సాంప్రదాయాలకు అందనంత దూరాన జీవిస్తుండడం యువత చెడు మార్గాలకు పునాదులన్నారు.ప్రపంచ దేశాల్లోని యువత అభివృద్ధి మార్గాలను ఎంచుకొని స్వశక్తితో ఎదుగుతుంటే భారతదేశంలోని యువత స్వల్పకాలిక అవసరాల కోసం జీవితాలను పణంగా పెట్టుకుంటూ ఆగమవుతున్నారన్నారు.సాంప్రదాయాలకు నిలయమైన భారతదేశం చరిత్ర క్షమించడానికి నోచుకోలేని దారివైపు మళ్ళించబడుతుందన్నారు.

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

## ఆదర్శవంతమైన యువతను కనుగొనడం సాధ్యమేనా !

యువత జీవిత విలువలకు జీవన మార్గాలు ఎక్కడ

కల్చర్ది తప్పా.... కాలంది... తప్పా యువత అడుగులు ఎటువైపు మల్లుతున్నాయి

పరాయి దేశపు కల్చర్ను ఆస్వాదిస్తున్న యువత

చదువుల మీద శ్రద్ధ తగ్గింది వ్యసనాల మీద శ్రద్ధ పెరిగింది

పల్లెటూరు వాతావరణం ఎంతటి అందంగా ఉండేది

పుట్టినరోజు పార్టీలైతే రోత పుట్టిస్తున్నాయి

బాధ్యతను మరిచిన యువత.... జీవితాలను భారం చేసుకుంటున్నారు


గంజాయి... డ్రగ్స్ ను సాంప్రదాయాలుగా మలుచుకుంటున్నారు

ఉన్మాదాలకు అలవాటు పడుతున్న యువత పెరిగిపోతున్నారు

బెదిరింపులు బ్లాక్ మెయిలింగ్లు చిల్లర అలవాట్లు నేటి యువతలో అభివృద్ధి మార్గాలు ?

ఉన్నత చదువులు పూర్తి చేస్తున్నప్పటికీ ఊహాలలోకంలో బతికేస్తున్న యువత

డాక్టర్ బరిగెల శివ



## బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో కేటీఆర్ కీలక సమావేశం

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో కేటీఆర్ భేటీ

ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో ప్రత్యేక సమావేశం

కవిత లేఖ, వ్యాఖ్యలపై చర్చించినట్లు సమాచారం

జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవాలపైనా మంతనాలు

ఈ నెల 28న కేటీఆర్ అమెరికా పర్యటన

2

## చోరీకి గురైన ఫోన్లు కొరియర్‌లో తిరిగొస్తున్నాయి.. ఎలాగంటే!

సీఈఐఆర్ పోర్టల్ ద్వారా దేశవ్యాప్తంగా చోరీకి గురైన ఫోన్లు గుర్తింపు

ఐఎంఈఐ నంబర్ ఆధారంగా మొబైళ్లను ట్రాక్ చేస్తున్న వ్యవస్థ

ఘజియాబాద్ పోలీసులు సుమారు 1200 ఫోన్లు స్వాధీనం

వివిధ రాష్ట్రాల వారు పోలీసులకు ఫోన్లు కొరియర్ ద్వారా వాపస్

ఫోన్ల రికవరీ రేటును మెరుగుపరిచేందుకు రాష్ట్రాల చర్యలు

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోనూ మంచి రికవరీ రేటు నమోదు

2



## నటి ప్రీతి జింటా మంచి మనసు..

ఆర్మీకి రూ. 1.10 కోట్ల విరాళం

సౌత్ వెస్టన్ కమాండ్‌లోని సైనిక వితంతువుల సంక్షేమ నిధికి రూ. 1.10 కోట్ల విరాళం

కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద విరాళం అందజేత

సైనికులు చేసిన త్యాగాలకు వెలకట్టలేమన్న ప్రీతి జింటా

కానీ వారి కుటుంబాలకు అండగా ఉందామంటూ నటి పిలుపు

వివరాలు 2లో

## సరస్వతి పుష్కరాలకు హాజరై పుష్కరస్నానం చేసిన గవర్నర్ దంపతులు





### స్వాగతం పలికిన మంత్రి శ్రీధర్ బాబు, అధికారులు

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ దంపతులు సరస్వతిఘాట్ లో పుష్కర స్నానమాచరించారు. అనంతరం ఆలయంలో గవర్నర్ దంపతులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. కాళేశ్వరం పుణ్యక్షేత్రంలోని త్రివేణిసంగమంలో సరస్వతి పుష్కరాలు ఆదివారం 11వ రోజుకు చేరుకున్నాయి.

## మిల్లా మాగీ ఆరోపణలపై విచారణకు కమిటీ ఏర్పాటు

### సీనియర్ ఐపీఎస్ అధికారి శిఖా గోయల్ నేతృత్వంలో ఒక ప్రత్యేక కమిటీ ఏర్పాటు



హైదరాబాద్ : మిస్ ఇంగ్లాండ్ 2021 అయిన మిల్లా మాగీ చేసిన సంచలన ఆరోపణలపై తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. సీనియర్ ఐపీఎస్ అధికారి శిఖా గోయల్ నేతృత్వంలో ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో సభ్యులుగా ఐపీఎస్ అధికారి రెమా రాజేశ్వరి, సైబరాబాద్ డీసీపీ సాయిశ్రీ వ్యవహరిస్తున్నారు. మిస్ వరల్డ్ కాంటెస్టెంట్‌లను ప్రశ్నించి, పోటీలు నిర్వహణ తీరుపై సమగ్రంగా ఆరా తీసేందుకు కమిటీ సిద్ధమవుతోంది. మిల్లా మాగీ డిన్నర్ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎవరెవరు? ఆమెతో ఎవరు కూర్చున్నారు? అన్న వివరాలను కూడా కమిటీ సేకరించనుంది. ఆమె ఆరోపణలలో ఎంత మేర నిజం ఉందో పరిశీలించనుంది. ముఖ్యంగా ఆమె చెప్పినట్టుగా ఏవైనా ఇబ్బందులు ఎదురయ్యాయా? అన్న అంశంపై కమిటీ దృష్టి సారించనుంది. తెలంగాణ ప్రభుత్వం, మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్‌పై మిల్లా చేసిన ఆరోపణలు తీవ్ర చర్చకు దారి తీసిన నేపథ్యంలో ఈ విచారణకు ప్రాధాన్యత ఏర్పడింది.

# కసాయి కల్చర్ కమ్మనిదాయే..

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

చెదిరిపోతున్న యువత జీవితాలకు వ్యసనాలే కారణమని డాక్టర్ బరిగెల శివ వాక్యానించారు. బాధ్యతాయుతమైన జీవితాలకు అలవాటు పడాల్సిన యువత అదుపుతప్పి జీవిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. స్వతహాగా ఎదుగుతున్న యువత దేశానికి ఆదర్శమన్నారు. కష్టమోరుస్తున్న తల్లిదండ్రులకు కనీసం బాసటగా నిలువలేక పోతున్నారని బాధపడ్డారు. కట్టుదిట్టమైన సాంప్రదాయాలకు అందనంత దూరాన జీవిస్తుండడం యువత చెడు మార్గాలకు పునాదులన్నారు.ప్రపంచ దేశాల్లోని యువత అభివృద్ధి మార్గాలను ఎంచుకొని స్వశక్తితో ఎదుగుతుంటే భారతదేశంలోని యువత స్వల్పకాలిక అవసరాల కోసం జీవితాలను పణంగా పెట్టుకుంటూ ఆగమవుతున్నారన్నారు.సాంప్రదాయాలకు నిలయమైన భారతదేశం చరిత్ర క్షమించడానికి నోచుకోలేని దారివైపు మళ్ళించబడుతుందన్నారు.

జ్ఞానం సంపాదన కన్నా గాలి తిరుగుడుకు ఎక్కువగా ఆసక్తి చూపుతున్న యువతను చూస్తుంటే దేశం వెనుకబాటుతనం కొట్టొచ్చినట్టుగా కనిపిస్తుందన్నారు.ప్రభుత్వాలతో పోట్లాడి ఉద్యోగాలు సాధించుకోవాల్సిన యువత మోడరన్ కల్చర్కు అలవాటు పడి అదే లోకమని జీవిస్తున్నారన్నారు.దినదినం భారంగా తయారవుతున్న సంస్కృతి వైఫల్యాలను ప్రభావితం చేస్తున్నది యువత జీవన విధానమేనన్నారు.జీవిత లక్ష్యాలను సాధించాల్సిన యువత అదృష్టాలపై ఆధారపడుతూ మూఢనమ్మకాల మోజులో బతికేస్తున్నారన్నారు.గంజాయి డ్రగ్స్ ను సాంప్రదాయాలుగా పెట్టుకుంటున్న యువత పట్ల ప్రభుత్వాలు శ్రద్ధ వహించలేకపోతున్నాయన్నారు.

నడిబజారులో కల్తీ కల్చర్ను పెంచి పోషిస్తున్న యువతను ప్రభుత్వాలు అదుపు చేయలేకపోతున్నాయన్నారు.లగ్జరీ జీవితాలను కొనసాగించడం కోసం యువత అంతర్జాతీయ దొంగతనాలకు అలవాటు పడుతున్నారన్నారు.దేశంలో మోస్ట్ పాపులర్ గా కొనసాగుతున్న సైబర్ నేరగాళ్ల జాబితాలో 90 శాతం యువతే కనిపిస్తుండడందేశ భవిష్యత్తు నాశనానికి మూల కారణమన్నారు.గమ్మత్తైన విషయం ఏమిటంటే ఉన్నత స్థాయిలో ఉద్యోగాల్లో కొనసాగుతున్న కొంతమంది వ్యక్తులు సైబర్ కార్యక్రమాలను, సైబర్ నేరాలను సైబర్ వ్యవస్థలను, సైబర్ సాంప్రదాయాలను, పెంచి పోషిస్తూ వాటికి యువత జీవితాల్ని ముడిపెట్టి నాశనం చేస్తున్నారన్నారు.లక్షల్లో జీతాలు తీసుకునే అధికారులు సైతం సైబర్ నేరగాళ్ల తీవ్రతను ప్రదర్శిస్తుంటే దేశ భవిష్యత్తు ప్రమాదంలో పడదా అంటూ తీవ్రంగా మందలించారు.

ఎక్కడ చూసినా ఎక్కువ శాతం యువత రాజకీయ నాయకుల చుట్టూ తిరుగుతూ బల ప్రదర్శనలను పరీక్షించుకొంటూ సామాన్య యువత జీవితాలను పగ పట్టే విధంగా ప్రయత్నిస్తున్నారన్నారు.యువత మధ్య రాగద్వేషాలు గొడవలు కక్షలు పెరగడానికి రాజకీయ ప్రభావితమే ముఖ్య కారణంగా చెప్పుకొచ్చారు.నచ్చిన నాయకులు ఎంతటి రోత పని చేసిన పరవాలేదు గాని ప్రజల నుండి చిన్న వ్యతిరేకత సంభవించిన మరుక్షణమే క్షమించరాని నేరంగా భావిస్తున్న యువత నేరుగా దాడులు చేస్తున్నారన్నారన్నారు.రాజకీయ నాయకుల చుట్టూ జరుగుతున్న సన్నివేశాలు యువత జీవితాలపై పెనుబారమైన ప్రభావితం చూపిస్తున్నప్పటికిని అట్టి పనికిరాని కల్చరే యువతను పూర్తిగా చెడగొడుతుందన్నారు.గౌరవ మర్యాదలకంటే గాలి ముచ్చట్లుకే ఎక్కువగా మక్కువ పెంచుకుంటున్నారన్నారు .తల్లిదండ్రుల బాధ్యతలను నెరవేర్చాల్సిన యువత పనికిరాని కల్చర్ కు అలవాటు పడుతుండడం బాదేస్తుందన్నారు.రేవ్ పార్టీలు రెచ్చగొడుతుండగా యువత మాత్రం పనికిమాలిన కల్చర్కు అలవాటు పడుతున్నారన్నారు.కల్తీ మద్యానికి బానిసలై చదువులను పూర్తిగా విడమరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేద కుటుంబాల్లో జన్మించిన యువత చిన్న ఉద్యోగం దొరికితే చాలు బాగుపడగలమని భావించుకుంటూ జీవిత లక్ష్యాల కోసం పడరాని కష్టాలు పడుతూ ఆరాటాలతో లక్ష్య సాధనల వైపు అడుగులేస్తున్నారన్నారు.

ప్రభుత్వలు కల్పిస్తున్న సౌకర్యాలు కన్నా వ్యక్తిగత సౌకర్యాలను కూడా మెరుగుపరచుకోవాలన్నారు.బీర్లు బిర్యానీకి బానిసవుతున్న యువత దానినే కమ్మని కల్చర్ గా భావిస్తున్నారన్నారు.దేశంలో యువత బతుకు దరిద్రంలోనికి నెట్టివేయబడుతుందని దానికి పూర్తి బాధ్యత రాజకీయాలదేనన్నారు.కక్షలు తీర్చుకోవడంలో రాటుదేలుతున్న రాజకీయం యువతను పావులుగా వాడుకుంటున్నారని తీవ్రంగా మండిపడ్డారు.అవసరాల కోసం యువతను ఉపయోగించుకుంటున్న రాజకీయ నాయకులు అవసరాలు తీరగానే యువత జీవితాలను అగమ్య గోచరంలోనికి నెట్టివేస్తున్నారు.ప్రతి రాజకీయ నాయకుడు స్వతహాగా యువతకు జీవనోపాధి కల్పించే మార్గాలను చూపించాలన్నారు.భారతదేశ పవిత్ర సాంప్రదాయ సంస్కృతి హద్దులు దాటి ప్రపంచ దేశాలను ఆకర్షిస్తుంటే ప్రపంచ దేశాల పబ్ కల్చర్లకు భారతదేశ యువత ఆకర్షితులు అవుతున్నారన్నారు.

మాదకద్రవ్యాల వినియోగంలో, డ్రగ్స్ అండ్ గంజాయి ఉపయోగంలో ప్రస్తుత భారతదేశం ప్రపంచ దేశాలతో పోటీపడి స్థాయికి ఎదుగుతుందన్నారు.దానివల్ల యువత జీవితం పూర్తిగా విచ్ఛిన్నమైపోతుందన్నారు.కడుపు చంపుకొని కష్టపడి చదివిస్తున్న తల్లిదండ్రులను కనీసం గుర్తించలేని దారుణమైన స్థితిగతులలోనికి యువత బలవంతంగా నెట్టివేయబడుతున్నారన్నారు.అనేకచోట్ల మద్యం కోసం డబ్బులు ఇవ్వలేదని తల్లిదండ్రులను చంపిన పిల్లలను చూస్తున్నామన్నారు.మద్యం మత్తులో గంజాయి మత్తులో యువత విచ్చలవిడిగా వికృతమైన చేష్టలకు అలవాటు పడుతున్నారన్నారు.భారత దేశంలో ఎన్నికల ముందు యువత జీవితాలను మారుస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వాలు నేడు అదే యువతను వాళ్ల... వాళ్ల.... రాజకీయ పదవుల గెలుపు కోసం పావులుగా వాడుకుంటూ అధికారం దక్కగానే ఆమడ దూరాన పెడుతున్నారన్నారు.ఈ దేశంలో నెగ్గాలంటే జ్ఞానం ఒక్కటే మార్గమని జ్ఞానం సంపాదించాలంటే కష్టపడి చదువుకోవాలని పిలుపునిచ్చారు.అనుకున్న లక్ష్యాలను సాధించాలంటే విద్య ఒకటే మార్గమని ఉపాధి సాధించాలంటే జ్ఞానంతోనే సాధ్యమని సూచించారు.కట్టుదిట్టమైన సాంప్రదాయాలకు అలవాటు పడ్డ యువత ఉన్నతమైన లక్ష్యాలతో ముందుకు సాగుతున్నారన్నారు.కుటుంబ

భారాలను బాధ్యతలుగా స్వీకరిస్తున్న యువత ఆదర్శవంతమైన జీవితాలను కొనసాగిస్తున్నారన్నారు.దేశంలో ఎక్కడ చూసినా స్వతహాగా జీవించగలిగే వ్యక్తులు సమాజాన్ని ,సామ్రాజ్యాన్ని, ప్రజాస్వామ్యాన్ని, భారత రాజ్యాంగాన్ని, అత్యధికంగా గౌరవిస్తూ ఆదర్శవంతమైన ప్రభావితులుగా వెలుగొందలన్నారు.దేశంలో ఎక్కడ చూసినా డబ్బు ప్రభావం పెరిగిపోయిందని అది మనుషుల జీవితాలను నాశనం వైపు నడిపిస్తుందన్నారు.ఒక్క అవినీతి అక్రమ మార్గం ఎంతటి లోతైన నాశనాన్ని చేసి చూపిస్తుందో అలాంటి వాటిని ప్రస్తుత సమాజంలో విచ్చలవిడిగా చూడగలమన్నారు.అక్రమం చుట్టూ తిరుగుతున్న యువత అదే ఆదర్శవంతమైన కల్చర్గా భావించి నమ్మి మోసపోతున్నారన్నారు.నేటి దినాల్లో నిజాయితీగా బతకాలంటే చావు ఒక్కటే మార్గం అన్నారు.అవసరాలకు వాడుకునే నాయకులు ఎక్కువైపోతున్న నేటి రాజకీయ దినాల్లో మనతో అవసరాలు తీర్చుకొని మనకోసం తల్లడిల్లే ఆత్మీయ సన్నిహితులు, ఆదుకోవలసిన నాయకులు ఎక్కడా లేరన్నారు.యువత అత్యంత శక్తివంతమైన వారిని స్వశక్తితో దేశ రాజకీయాల్ని ప్రభావితం చేయాలని పిలుపునిచ్చారు.రాజకీయ

రొంపులో విచ్ఛిన్నమవుతున్న దేశాన్ని సన్మార్గం వైపు నడిపించగల శక్తి కేవలం ఒక యువతలోనే ఉందన్నారు.ఆదర్శవంతమైన సమాజ నిర్మాణం కోసం యువత ఎప్పుడూ తహతలాడాలన్నారు.కండ్ల ముందు జరుగుతున్న కట్టు కథలను, కల్పితాలను నమ్మకుండా యువత తలుచుకుంటే ఏం చేయగలరో దేశానికి చేసి చూపించాలన్నారు.రాజకీయ నాయకుల కబంధ హస్తాల్లో మిళితమైపోయి రాజకీయపు బానిస సంకెళ్లను అనుభవిస్తున్న యువత వాటన్నింటిని తెంచుకొని బాధ్యతాయుతంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.



# స్నేహ బంధానికి చిహ్నం ఆప్యాయత





**రవి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న జై భీమ్ చైర్మన్**
**రవిపై అన్నయ్య ప్రేమను కనపరిచిన డాక్టర్ బరిగెల శివ**

**హైదరాబాద్ (జై భీమ్ న్యూస్)**

తన సొంత తమ్ముడితో సమానమైన రవి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించిన డాక్టర్ బరిగెల శివ. హైదరాబాద్ లో ఆదివారం రాత్రి జరిగిన పుట్టినరోజు వేడుకల్లో సన్నిహితులు,స్నేహితులతో కలిసి రవి పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరిపించారు. జై భీమ్ సంస్థకు వెన్నంటి ఉంటూ కష్టపడి పని చేస్తున్న సోదర సమానుడైన రవి పుట్టినరోజు ఎంతో ప్రత్యేకమైనదిగా నిర్వహించబడడం ఆనందదాయకం. ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని మనసారా అభినందిస్తూ ఆశీర్వదించారు. ఉన్నతమైన చదువులతో పాటు గ్రూప్స్ సాధించాలని లక్ష్యంతో,ఆకాంక్షతో ముందుకు అడుగువేస్తున్న రవి నాయక్ తన లక్ష్యసాధనాన్ని చేరుకునే వరకు జై భీమ్ సంస్థ చైర్మన్ గా తన వంతు సహాయ బాధ్యతలను నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. ఈ ఈ కార్యక్రమంలో ఎర్రోళ్ల ప్రవీణ్, రాజేందర్,రవీందర్, వెంకట్ సాయి, బరిగెల ప్రవీణ్, లడ్డు శివరాం సాయి నాగరాజ్ అనేకమంది పాల్గొన్నారు



# నటి ప్రీతి జింటా మంచి మనసు..

**ఆర్మీకి రూ. 1.10 కోట్ల విరాళం**
**సౌత్ వెస్టన్ కమాండ్‌లోని సైనిక వితంతువుల సంక్షేమ నిధికి రూ. 1.10 కోట్ల విరాళం**
**కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద విరాళం అందజేత**
**సైనికులు చేసిన త్యాగాలకు వెలకట్టలేమన్న ప్రీతి జింటా**
**కానీ వారి కుటుంబాలకు అండగా ఉందామంటూ నటి పిలుపు**

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

ఐపీఎల్ ఫ్రాంచైజీ పంజాబ్ కింగ్స్ (పీబీకేఎస్) సహ యజమాని, నటి ప్రీతి జింటా మంచి మనసు చాటుకున్నారు. సౌత్ వెస్టన్ కమాండ్‌లోని సైనిక వితంతువుల సంక్షేమ నిధి (%ూఔఔూ%)కి రూ. 1.10 కోట్ల విరాళం ప్రకటించారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (%జూ=%) కింద ఈ విరాళం అందజేశారు. జైపూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో సౌత్ వెస్టన్ కమాండ్ ఆర్మీ కమాండర్, ప్రాంతీయ అధ్యక్షుడు శప్తా శక్తి, ఆర్మీ కుటుంబాలు హాజరైన సందర్భంగా ఈ విరాళం అందించారు. వీర నారీమణుల సాధికారితకు, వారి పిల్లల చదువు కోసం ఈ మొత్తాన్ని వెచ్చించనున్నారు. సైనికులు చేసిన త్యాగాలకు వెలకట్టలేమని, కానీ వారి కుటుంబాలకు అండగా ఉందామని ఈ సందర్భంగా ప్రీతి జింటా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జైపూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, "మన సాయుధ దళాల ధైర్యవంతులైన కుటుంబాలకు ఎంతో కొంత సాయం చేయడం అనేది గౌరవం, బాధ్యత రెండూ. మన సైనికులు చేసిన త్యాగాలను నిజంగా తిరిగి చెల్లించలేం. కానీ మనం వారి కుటుంబాలకు అండగా నిలిచి, వారిని ముందుకు సాగడానికి మద్దతు ఇవ్వగలం. భారతదేశ సాయుధ దళాల పట్ల మేము అపారమైన గర్వాన్ని కలిగి ఉన్నాం. మన దేశం, మన ధైర్యవంతులైన దళాలకు మద్దతుగా నిలబడతాం" అని ప్రీతి జింటా అన్నారు.

# రాజులకొత్తపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో అవినీతి కల్లోలం

**గ్రామ కార్యదర్శి యాకుబ్ రెడ్డి పై తీవ్ర ఆరోపణలు,వెంటనే విచారణ చేసి చర్యలు తీసుకోవాలి : గ్రామ యువత**





**మహబూబాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్**

నెల్లికుదురు మండలానికి చెందిన రాజులకొత్తపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం అవినీతి కూపంగా మారిందని గ్రామ యువత ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ కార్యదర్శి యాకూబ్ రెడ్డి, గ్రామంలో జనన, మరణ ధృవీకరణ పత్రాలు, ఇల్లు స్థలం రిజిస్ట్రేషన్, పెళ్లి ధృవీకరణ పత్రాలు, పింఛను మార్పిడి వంటి సేవలందించాలంటే లంచం తప్పనిసరిగా డిమాండ్ చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. గ్రామంలోని పేద ప్రజలు సేవ చేసే బాధ్యత వదిలేసి, కార్యదర్శి లంచం లేకుండా ఏ ఒక్క పని కూడా చేయడంలేదని, ప్రజల వద్ద డబ్బులు కరోబారు ద్వారా తీసుకుంటున్నాడని గ్రామ యువత ఆరోపిస్తున్నారు. అలాగే వృద్ధులు మరణించిన తర్వాత ఆ పింఛను వారి భార్యల పేర్లపై పింఛను మార్పిడి చేయాలంటే కూడా వల్ల చేతులు తడపాల్సిందే అని స్థానికులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో, గ్రామ యువత కలెక్టర్ ని, జిల్లా పంచాయతీ అధికారులను ఈ విషయంలో వెంటనే జోక్యం చేసుకుని విచారణ జరిపి, గ్రామ కార్యదర్శి యాకూబ్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# సీనియర్ పాత్రికేయుడు ఎండి మునీర్ మృతి పట్ల సీఎం ఎ.రేవంత్ రెడ్డి సంతాపం

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**



సీనియర్ పాత్రికేయుడు ఎండి మునీర్ మృతి పట్ల ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సంతాపం తెలియజేశారు. వృత్తి పట్ల నిబద్ధత, సామాజిక ఉద్యమాల పట్ల అంకితభావం కలిగిన మునీర్ మరణం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. వివిధ పత్రికల్లో పనిచేసిన మునీర్ సింగరేణికి సంబంధించి ఎన్నో విషయాల్లో ప్రజలను చైతన్య పరిచారన్నారు. మునీర్ మరణం పాత్రికేయ లోకానికి తీరని లోటు అని అన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ముఖ్యమంత్రి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో ఇన్స్‌స్పెక్టర్ల బదిలీ

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్ స్పెక్టర్ గా పనిచేస్తున్న నాగబాబు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పోలీస్ స్టేషన్ కు బదిలీ కాగా... యాంటీ హ్యూమన్ ట్రాఫింగ్ విభాగంలో ఇన స్పెక్టర్ గా పనిచేస్తున్న పి. వెంకన్నను కాజీపేట్ ట్రాఫిక్ బదిలీ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఉత్తర్వులు జారీచేశారు.

# సంపాదకీయం

## మసకబారుతున్న కుటుంబ వ్యవస్థ

భారతీయ సంస్కృతికి, సంప్రదాయాలకు, నాగరికత పురోగతికి మూలమైనది ఉమ్మడి కుటుంబ వ్యవస్థ. ఆ వ్యవస్థ మూలాలే నేడు ఆధారాలను కోల్పోతున్నాయి. రక్త సంబంధము, సహచరత్వము, ఒకే నివాసం అంశాల విషయంలో కుటుంబ నైతిక, సామాజిక సూత్రాలు, సమైక్యత, సంఘటిత సమిష్టి జీవన



విధానం గురించి ఈ కాలంలో పట్టింపులు లేకుండా పోతున్నాయి. కుటుంబం అనగా ఒకే గృహంలో నివసించే కొంత మంది మానవుల సమూహం. వీరు సాధారణంగా పుట్టుకతో లేదా వివాహముతో సంబంధమున్నవారు. సమాజంలో వివిధ మతపరమైన వివాహ చట్టాలు కుటుంబ వ్యవస్థను గుర్తించాయి. నాగరికత విస్తరణకు పూర్వమే మనదేశంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ఉందని వివిధ గ్రంథాలలో పొందుపరచబడి ఉంది. నాగరిక ప్రపంచంలోనూ మన దేశంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ మూడుపువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లింది. మనదేశంలో ఉమ్మడి కుటుంబాలు సిరిసంపదలతో తూలతూగాయనడంలో సందేహం లేదు. ఒక కుటుంబంలో తాత మొదలు వారి పిల్లలు వారి పిల్లలు ఇలా మూడు నుంచి నాలుగు తరాలు ఉమ్మడి అనే గొడుగు కింద ఒదిగి పోయేవి. ఇంటి లోని పెద్దకు అందరూ గౌరవం ఇవ్వాల్సిందే. ఆయన మాటే వేదవాక్కు. అందరిదీ ఉమ్మడి వ్యవసాయమే. సమష్టి సంపదనే, సమష్టి భోజనాలే ఉండే వంటే ముచ్చటేస్తుంది. తల్లిదండ్రులు, అత్తమామలు, అక్క చెల్లెళ్లు, అన్నదమ్ములు, బావా మరదళ్లు, బంధు మిత్రులు, తాతలు, బామ్మలు, మనవలు, మనవ రాండ్రతో కళకళలాడే ఉమ్మడి కుటుంబాలు ఆప్యాయతలు ప్రేమానురాగాలకు నిలయాలు. పిల్లలు చిన్నవయస్సులో ఉన్నపుడు తల్లిదండ్రుల చెంతనే ఉంటారు. వారు పెద్దవారై పెళ్ళిళ్ళు అయిపోతే ఎవరి కుటుంబాలు వారివే. అంటే ఒక కుటుంబం నుంచి మరిన్ని కుటుంబాలు ఉద్భవిస్తున్నాయి. ఒక కుటుంబం మరెన్ని కుటుంబాలను సృష్టించి నప్పటికీ వంశవృక్షపు వేళ్లు మాత్రం మొదటి కుటుంబం వద్దే ఊనుకుని ఉంటాయి. అందుకే సంవత్సరంలో ఒక రోజైనా అందరూ కలుసు కోవాలని సరదాగా గడపాలని కోరుకోవడం సహజం. ఆధునిక యుగంలో ఒకే ఇంట్లో ఉన్నప్పటికీ ఒకరినొకరు పలుకరించుకునే సమయం చిక్కని కుటుంబాలు ఎన్నో. కేవలం ఫోన్‌లోనో, మొబైల్‌లోనో యోగ క్షేమాలు కనుక్కునే కుటుంబాలు కూడా లేకపోలేదు. ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాలకు మనదేశం పుట్టిల్లు. ఇప్పుడు ఆ సంస్కృతి భూతద్దం పెట్టి వెతికినా దొరకదంటే అతిశయోక్తి కాదు. అనేక కుటుం బాలు వ్యక్తిగత కారణాలతో విచ్ఛిన్నం కావడం మనం రోజూ చూస్తూ ఉన్నదే. అయినప్పటికీ మన దేశంలో అనేక కుటుంబాల మధ్య కనిపించే అన్యోన్యతా భావం మరే దేశంలోనూ కనిపించదు. విదేశీ పాలకుల పాలనలో ఉమ్మడి కుటుంబాలుగా చెలామణి అయిన ఎన్నో కుటుంబాలు నవనాగరిక ప్రపంచంలో విచ్ఛిన్న మయ్యాయి. ఆధునికత పెరగడం, నాగరికత పురోభివృద్ధి, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం వెరసి ఉమ్మడి వ్యవస్థ మీద తీవ్ర ప్రభావాన్ని చూపింది. నవ నాగరిక ప్రపంచంలో రెండు కుటుంబాలు కాదు కదా రెండు మనసులు కూడా కలసి జీవించ లేని పరిస్థితి నెలకొంది. డబ్బు సంపాదన కోసం కనీసం భార్యభర్తలు కూడా ఒక చోట కూర్చుని ఒకరినొకరు పలకరించుకునే సమయం చిక్కడం లేదంటే మన కుటుంబాలు ఎంతగా విచ్ఛిన్న మయ్యాయో అర్థం చేసుకోవచ్చు. ఉమ్మడి కుటుంబాలలో కలిసి మెలిసి మనగలిగే మనస్తత్వాలు లోపించి పెళ్లయిన మరునాడే వేరు కాపురాలు పెట్టుకుని జంటలుగా ఒంటరై పోతున్నారు. దీంతో సలహాలిచ్చే పెద్ద దిక్కులు లేకపోవడం, ఆపదలో ఆదుకునే ఆత్మీయులు దూరం కావడం, కనీసం మనసులోని బాధలను పంచుకునే బంధువులు కరువవ్వడం నేటి సమాజంలో మనకు నిత్యం కనిపించే దృశ్యం. కుటుంబ దౌర్జన్యం చట్టం 498-ఎ ను దుర్వినియోగం చేయడం ద్వారా కొందరు భార్యలు, భర్తలతో పాటు వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులపై తప్పుడు కేసులు బనాయించి వారిని వేధింపులకు గురి చేస్తున్నారు. బోగస్ వరకట్న కేసులు బనాయించడం ద్వారా దేశవ్యాప్తంగా వేల మంది పురుషులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ పరిస్థితి ఇదే విధంగా కొనసాగితే పురుషులు వివాహం చేసుకోవడానికి వెనుకంజ వేసే పరిస్థితి వస్తుంది. భార్యాభర్తల మధ్య చోటు చేసుకున్న విభేదాలు న్యాయస్థానం వెలుపలనే పరిష్కరించు కోవడం సముచితంగా ఉంటుందని విజ్ఞులు, అనుభవజ్ఞులు అభిప్రాయ పడుతున్నారు.

## బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో కేటీఆర్ కీలక సమావేశం

**బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో కేటీఆర్ భేటీ**
**ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో ప్రత్యేక సమావేశం**
**కవిత లేఖ, వ్యాఖ్యలపై చర్చించినట్లు సమాచారం**
**జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవాలపైనా మంతనాలు**
**ఈ నెల 28న కేటీఆర్ అమెరికా పర్యటన**

హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశమయ్యారు. సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రానికి వెళ్లిన కేటీఆర్, ఆయనతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. పార్టీలో ఇటీవల చోటుచేసుకున్న కొన్ని పరిణామాలు, రాబోయే కార్యక్రమాల నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. ఇటీవల ఎమ్మెల్సీ కవిత, తన తండ్రి కేసీఆర్‌కు రాసిన అంతర్గత లేఖ బయటకు రావడం, ఆ తర్వాత ఆమె మీడియా సమావేశంలో "కేసీఆర్ దేవుడు.. కానీ, ఆయన చుట్టూ దెయ్యాలు ఉన్నాయి" అంటూ చేసిన వ్యాఖ్యలు పార్టీ వర్గాల్లోనూ, రాజకీయంగానూ తీవ్ర చర్చనీయాంశమైన విషయం తెలిసిందే. ఈ లేఖ, కవిత వ్యాఖ్యలు, తదనంతర పరిణామాల నేపథ్యంలో కేసీఆర్‌ను కేటీఆర్ కలవడం ప్రాధాన్యంత సంతరించుకుంది. పార్టీలోని ప్రస్తుత పరిస్థితి, భవిష్యత్ కార్యాచరణపై వీరిద్దరూ సమీక్షించుకున్నట్లు సమాచారం. మరోవైపు, జూన్ 2వ తేదీన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పార్టీ ఆధ్వర్యంలో ఏ విధంగా నిర్వహించాలనే దానిపై కూడా వీరి మధ్య చర్చలు జరిగాయని తెలుస్తోంది. కాగా, కేటీఆర్ ఈ నెల 28వ తేదీన అమెరికా పర్యటనకు వెళ్లనున్నారు. జూన్ 1న అక్కడ నిర్వహించే ఓ కార్యక్రమంలో ఆయన పాల్గొంటారు. ఈ నేపథ్యంలో, అమెరికా పర్యటనకు ముందే రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల నిర్వహణకు సంబంధించిన పార్టీ కార్యక్రమాలపై ఒక స్పష్టమైన కార్యాచరణను రూపొందించేందుకే కేసీఆర్‌తో కేటీఆర్ చర్చించినట్లు పార్టీ వర్గాలు అంటున్నాయి.

## ప్రశాంతంగా గ్రామ పాలన ఆఫీసర్స్ పరీక్ష

**133మంది అభ్యర్థులకుగాను 122 మంది హాజరు**
**పరీక్ష తీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

గ్రామ పాలన ఆఫీసర్స్ టెస్ట్ 2025 ఆదివారం ప్రశాంతంగా జరిగింది. జిల్లాకు సంబంధించి హనుమకొండలోని సెయింట్ పీటర్స్ సెంట్రల్ పబ్లిక్ స్కూల్ లో ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రంలో 133 అభ్యర్థులకు గాను 122 మంది అభ్యర్థులు హాజరై పరీక్ష రాశారు. 11 మంది అభ్యర్థులు పరీక్షకు గైర్హాజరయ్యారు. గ్రామ పాలన ఆఫీసర్స్ పరీక్ష నిర్వహించిన సెయింట్ పీటర్ సెంట్రల్ పబ్లిక్ స్కూల్ ను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య సందర్శించారు. పరీక్ష జరుగుతున్న తీరును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో ఏర్పాట్లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇంతకుముందు రెవెన్యూ శాఖలో పనిచేసిన వీఆర్వోలు, వీఆర్ఏలు గ్రామ పాలన ఆఫీసర్స్ పరీక్షను రాశారు. కలెక్టర్ వెంట



ఆర్డిఓ డాక్టర్ కె.నారాయణ, కలెక్టరేట్ ఏఒ గౌరీశంకర్, చీఫ్ సూపర్డెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నాటికి విలీన గ్రామాలలో.. చుక్క నీరు నిల్వకుండా ప్రత్యేక చర్యలు

**సంక్షేమం, అభివృద్ధి సమపాలుగా చేస్తున్నాం**
**ప్రజలందరూ పార్టీలకు అతీతంగా అభివృద్ధికి సహకరించాలి**
**విలీన గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానన్న ఎమ్మెల్యే నాగరాజు**
**డివిజన్ పరిధిలోని ప్రజలకు ప్రభుత్వంతో చర్చించి పట్టాలు ఇప్పిచ్చే విధంగా కృషి చేస్తానన్న ఎమ్మెల్యే నాగరాజు**
**పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు**

వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్

వచ్చే ఎన్నికల నాటికి ప్రతి కాలనీలో చుక్క నీరు నిల్వకుండా చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. గురువారం రోజున గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ పరిధిలోని %వా=% నగర్ సుమారు 50 లక్షల రూపాయల 15వ ఆర్థిక సంఘం నిధులతో రోడ్డు సైడ్ డ్రైన్ %డ% రోడ్డు ల నిర్మాణం కోసం నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణిలతో కలిసి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాగరాజు. తొలుత ఎమ్మెల్యే నాగరాజుకి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎన్టీఆర్ నగర్ గ్రామంలో జిడబ్ల్యూఎంసి జనరల్ 20 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు కు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాగరాజు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.... స్థానిక ప్రజల అవసరాల దృష్ట్యా సమవుజ్జిగా అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. వర్షాకాలంలో సమీపిస్తున్న క్రమంలో నిర్ణీత సమయంలో రోడ్లు,డ్రైన్ నిర్మాణాలు పూర్తి చేయాలని ఆదేశించారు.స్థానిక ప్రజలు ఎమ్మెల్యే నాగరాజుకి కృతజ్ఞతలు తెలియజేశారు.. అభివృద్ధి అనేది నిరంతరం ప్రజలందరూ ప్రభుత్వానికి అధికారులకు సహకరించాలని కోరారు. అభివృద్ధి కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని ప్రజలు ప్రభుత్వ యంత్రాంగానికి సహకరిస్తే ఒక్కొక్కటిగా చేసుకుంటూ వస్తున్నాయి పేర్కొన్నారు.ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి మరియు సంక్షేమం సమవుజ్జీగా చేస్తున్నామని తెలిపారు. గత పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదని విలీన గ్రామాల కోసం ఆలోచన చేయక చాలా కాలనీలలో డ్రైన్ మరియు సీసీ రోడ్ల అవసరం ఉన్నదని క్రమేపీ మున్సిపల్ నుంచి ఆర్%డ%బి నుంచి నిధులను తీసుకుని వస్తూ పనులను చేపిస్తున్నమని తెలిపారు. అలాగే డివిజన్ లోని పలుసమస్యల నా దృష్టిలో ఉన్నాయి ఒక్కొక్కటి అన్ని చూసాను తీరుస్తాను అన్నారు. ప్రధాన సమస్యలు ఇళ్ళ



పట్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఇప్పిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. నా సిడిఎఫ్ %డ% మున్సిపల్ నిధులతో డివిజన్ లోని అన్నీ కాలనీలను అభివృద్ధి చేస్తానన్నారు. అలాగే మీకు ఏ సమస్య ఉన్న నా డయల్ యువర్ ఎమ్మెల్యే నెంబర్ 8096107107 కి ఫోన్ చేసి మీ సమస్య వివరిస్తే త్వరితన పని పూర్తి చేసే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన - సారయ్య, డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్, కాంగ్రెస్ నాయకులు సౌరం చిన్నయ్య, బండ్ల సురేందర్, వరంగల్ భాషా, పురాణం రవి, పైసా మహేష్, స్థానిక గ్రామ పార్టీ అధ్యక్షుడు ముచ్చర్ల స్టాలిన్, ఈర్ల రాజేందర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తాళ్లపల్లి రాకేష్, కస్తూరి భరత్, పిట్ట సుధీర్ తో పాటు డివిజన్ సీనియర్ నాయకులు కార్యకర్తలు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చోరీకి గురైన ఫోన్లు కొరియర్‌లో తిరిగొస్తున్నాయి.. ఎలాగంటే!

**సీఈఐఆర్ పోర్టల్ ద్వారా దేశవ్యాప్తంగా చోరీకి గురైన ఫోన్లు గుర్తింపు**
**ఐఎంఈఐ నంబర్ ఆధారంగా మొబైళ్లను ట్రాక్ చేస్తున్న వ్యవస్థ**
**ఘజియాబాద్ పోలీసులు సుమారు 1200 ఫోన్లు స్వాధీనం**
**వివిధ రాష్ట్రాల వారు పోలీసులకు ఫోన్లు కొరియర్ ద్వారా వాపస్**
**ఫోన్ల రికవరీ రేటును మెరుగుపరిచేందుకు రాష్ట్రాల చర్యలు**
**తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోనూ మంచి రికవరీ రేటు నమోదు**

హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

దేశవ్యాప్తంగా మొబైల్ ఫోన్ల చోరీలను అరికట్టి, పోగొట్టుకున్న ఫోన్లను బాధితులకు చేరవేయడంలో కేంద్ర ప్రభుత్వ 'సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్' (సిఈఐఆర్) పోర్టల్ కీలకపాత్ర పోషిస్తోంది. ఐఎంఈఐ (ఐఎంఈఐ) నంబర్ ఆధారిత ఈ వ్యవస్థ ద్వారా, దొంగిలించబడిన లేదా పోగొట్టుకున్న లక్షలాది ఫోన్లు వాటి అసలు యజమానులను చేరుతున్నాయి. ముఖ్యంగా, ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్ పోలీసులు ఈ విధానంతో వేల ఫోన్లను రికవరీ చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.

**ఘజియాబాద్ పోలీసుల విజయం... కొరియర్‌లో ఫోన్లు..**

ఘజియాబాద్ పోలీసులకు వివిధ రాష్ట్రాల నుండి దొంగ ఫోన్లు కొరియర్ల ద్వారా వెనక్కి వస్తున్నాయి. సీఈఐఆర్ ద్వారా ట్రాక్ చేసి, ఫోన్ వాడుతున్న వారిని పోలీసులు సంప్రదించడమే ఇందుకు కారణం. తెలియక సెకండ్ హ్యాండ్‌లో కొన్నవారు కూడా ఫోన్లను తిరిగి పంపిస్తున్నారు. ఉదాహరణకు, ఘజియాబాద్ వాసి రంజీత్ ఝా పోగొట్టుకున్న ఫోన్‌ను పుల్వామాలో గుర్తించి, కొరియర్ ద్వారా రప్పించారు. బస్సులో ఫోన్ పోగొట్టుకున్న బినోద్ కుమార్ గుప్తాకు కూడా తన ఫోన్ భటిండా నుంచి తిరిగి లభించింది. "ఫోన్ మళ్లీ దొరుకుతుందని ఊహించలేదు" అని బాధితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత రెండేళ్లలో ఘజియాబాద్ పోలీసులు సుమారు 1200 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

ఈ ఏడాది, దేశంలోని వివిధ ప్రాంతాల నుండి పోలీసు కార్యాలయాలకు, స్టేషన్లకు ప్రతిరోజూ వందలాది చిన్న పార్శిళ్లు వస్తున్నాయి. ఇవన్నీ దొంగిలించబడిన ఫోన్లను తిరిగి పంపిస్తున్న వారు పంపినవే. ఉదాహరణకు, పుల్వామాకు చెందిన 35 ఏళ్ల వ్యక్తి ఆరు నెలల క్రితం స్థానిక దుకాణంలో తక్కువ ధరకు ఒక సెకండ్ హ్యాండ్ ఫోన్ కొన్నాడు. ఫోన్ కండిషన్, బ్యాటరీ లైఫ్ చూసి సంతృప్తి చెంది కొనుగోలు చేశాడు. కానీ, నెల రోజుల తర్వాత ఆ ఫోన్ ఘజియాబాద్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ రంజీత్ ఝాదని అతనికి తెలిసింది.

రంజీత్ ఝా 2023 అక్టోబర్ 16న ఢిల్లీలో ఉద్యోగ ఇంటర్వ్యూ కోసం ఘజియాబాద్‌లోని తన ఇంటి నుండి బయలుదేరాడు. న్యూ బస్ అడ్డా మెట్రో స్టేషన్‌కు వెళ్లే ఆటోలో ఎక్కాడు. "ఆటోలో ఉన్నప్పుడు మా నాన్న నాకు ఫోన్ చేశారు. కాల్ మాట్లాడిన తర్వాత ఫోన్‌ను జేబులో పెట్టుకోకుండా చేతిలోనే పట్టుకున్నాను" అని ఝా తెలిపాడు. ఇంటర్వ్యూ ఆలోచనల్లో ఉండటంతో ఫోన్ ఎప్పుడు చేజారిందో గమనించలేదు. టికెట్ కౌంటర్ వద్ద డబ్బులు చెల్లించేటప్పుడు ఫోన్ పోయిన విషయం గ్రహించి, పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

**దేశవ్యాప్త గణాంకాలు... తెలుగు రాష్ట్రాల్లోనూ పురోగతి..**


మే 16, 2023 నుండి దేశవ్యాప్తంగా 50 లక్షలకు పైగా మొబైల్ ఫోన్ల వివరాలు సీఈఐఆర్ పోర్టల్‌లో చేరగా, 31 లక్షల ఫోన్లు బ్లాక్ చేయబడ్డాయి, 19 లక్షలు గుర్తించారు. వీటిలో 4.22 లక్షల ఫోన్లను పోలీసులు విజయవంతంగా రికవరీ చేశారు. ఉత్తరప్రదేశ్‌లో 1.1 లక్షల ఫోన్లు గుర్తించగా 27,537 రికవరీ అయ్యాయి. తెలుగు రాష్ట్రాల్లోనూ సీఈఐఆర్ సత్ఫలితాలనిస్తోంది. తెలంగాణలో 1.8 లక్షల ఫోన్లు గుర్తించగా, 78,842 రికవరీ కాగా, ఆంధ్రప్రదేశ్‌లో 67,454 ఫోన్లు గుర్తించి 24,198 తిరిగి యజమానులకు చేర్చారు. కర్ణాటక (78,507 రికవరీ) కూడా మెరుగైన పనితీరు కనబరిచింది.

**సవాళ్లు... నిరంతర పర్యవేక్షణ..**

అయితే, ఐఎంఈఐ నంబర్‌ను ట్యాంపర్ చేస్తే ఫోన్‌ను గుర్తించడం కష్టమని ఘజియాబాద్ అదనపు సీపీ అలోక్ ప్రియదర్శి తెలిపారు. ట్రాకింగ్ ప్రక్రియ సంక్లిష్టమైనది, సమయం తీసుకుంటుంది. ఫోన్లు స్విచ్ ఆఫ్ కావడం, వివిధ రాష్ట్రాల్లో ఉండటం ఆటంకాలు కలిగించే అంశాలు అని ఆయన అన్నారు. అయినప్పటికీ, ఐఎంఈఐ మార్చని లక్షలాది ఫోన్లను గుర్తించడం సాధ్యమవుతోందని అధికారులు చెబుతున్నారు. సిబ్బంది కొరత, కేసుల భారం వంటి కారణాల వల్ల... గుర్తించిన ఫోన్లకు, రికవరీ అయిన ఫోన్లకు మధ్య వ్యత్యాసం ఉంటోంది. రికవరీ ప్రక్రియను వేగవంతం చేయడానికి రాష్ట్రాలు చర్యలు తీసుకుంటున్నాయి. ఈ వ్యవస్థతో, దొంగ ఫోన్ వాడితే దొరికిపోయే అవకాశాలు గణనీయంగా పెరిగాయి.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# ఆర్ట్స్ కళాశాల ఉపాధి శిక్షణ అధికారిగా జితేందర్




**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల లో ఉపాధి, శిక్షణ కేంద్రం( ప్లేస్మెంట్ సెల్) అధికారిగా డాక్టర్ లాదెళ్ల జితేందర్ ను నియమిస్తూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సుంకరి జ్యోతి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జ్యోతి మాట్లాడుతూ కళాశాలలో నిర్వహిస్తున్న ఉపాధి కల్పన, శిక్షణ కేంద్రం ద్వారా వివిధ పోటీ పరీక్షలకు శిక్షణ ఇప్పించడం, వివిధ కంపెనీలలో ఉద్యోగ కల్పన చేపట్టుటకు ఈ కేంద్రం ఎంతగానో దోహదపడుతుందని కళాశాల విద్యార్థులు వివిధ కంపెనీలలో జరుగు ఇంటర్వ్యూలకు వెళ్లే ముందు శిక్షణ ఇప్పించడం ప్రధాన ఉద్దేశంతో కేంద్రం ఏర్పాటు చేశామని ప్రిన్సిపల్ జ్యోతి తెలిపారు. ఉపాధి కల్పన అధికారిగా నియమించబడిన జితేందర్ ను కళాశాల వైస్ ప్రిన్సిపల్ రెహమాన్, అధ్యాపకులు, విద్యార్థులు సిబ్బంది అభినందించారు.

# ఫలించిన దర్యాప్తు బృందం ప్రయత్నాలు

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

తెలంగాణ రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామంచోటు చేసుకుంది. రెడ్ కార్నర్ నోటీసు అమలు ప్రక్రియను అమెరికా ప్రభుత్వం ప్రారంభించింది. ప్రభాకర్ రావు ను అమెరికా నుంచి డిపోర్ట్ చేసేందుకు చర్యలు ప్రారంభమయ్యాయి. ఆయనను అమెరికా నుంచి భారత్‌కు పంపించేందుకు యూఎస్ హెూం ల్యాండ్ సెక్యూరిటీ ఏజెన్సీ చర్యలు చేపట్టింది. దర్యాప్తు బృందం ప్రయత్నాలు ఫలించాయి. ప్రభాకర్ రావు తనను రాజకీయ శరణార్థిగా గుర్తించాలని భారత్ తిరిగి పంపొద్దని పిటీషన్ వేశారు. దీనిపై స్పందించిన దర్యాప్తు బృందం.. ప్రభాకర్ రావును రాజకీయ శరణార్థిగా గుర్తించకుండా ఫోన్ ట్యాపింగ్ అక్రమాలను నివేదిక రూపంలో పంపింది. కాగా ఇప్పటికే ప్రభాకర్ రావుకు నాంపల్లి కోర్టు జూన్ 20వ తేదీ లోపు హాజరుకావాలని.. లేకుంటే ప్రకటిత నేరస్తుడిగా ప్రకటిస్తామని నాంపల్లి కోర్టు ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే.

**జూన్ 20వ తేదీ వరకు గడువు..**

కాగా ఈ కేసులో కీలక నిందితుడైన ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావుకు ప్రొక్లెయిమ్డ్ అఫెండర్ (ప్రకటిత నేరస్థుడు) నోటీసులు జారీ అయ్యాయి. ప్రభాకర్‌రావు పోలీసు విచారణకు హాజరుకానందున ఆయనను ప్రకటిత నేరస్థుడిగా ప్రకటించాలని కోరుతూ సిట్ దాఖలు చేసిన పిటిషన్‌ను నాంపల్లి కోర్టు అనుమతించింది. అయితే, ప్రభాకర్‌రావు తరఫు న్యాయవాది అభ్యర్థన మేరకు న్యాయస్థానం జూన్ 20వ తేదీ వరకు గడువు ఇచ్చింది. జూన్ 20లోగా ప్రభాకర్‌రావు దర్యాప్తు అధికారి ముందు హాజరు కాని పక్షంలో ఆయనను ప్రకటిత నేరస్థుడిగా ప్రకటిస్తామని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ మేరకు తారామతిలోని ప్రభాకర్ రావు ఇంటికి వెళ్లిన సిట్ అధికారులు.. అక్కడి గోడకు నోటీసు అంటించారు.

**గడువులోగా విచారణకు హాజరు కాకపోతే..**

గడువులోగా ప్రభాకర్ రావు విచారణకు హాజరు కాకపోతే.. ప్రకటిత నేరస్థుడిగా గుర్తించి ప్రభాకర్‌రావుకు చెందిన స్థిర, చర ఆస్తులను దర్యాప్తు అధికారులు సీజ్ చేసే అవకాశం ఉంది. కాగా, ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని ప్రభాకర్‌రావు దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు ఇప్పటికే తోసిపుచ్చిన విషయం తెలిసిందే. ప్రభాకర్‌రావును అమెరికా నుంచి రప్పించడం కోసం దర్యాప్తు అధికారులు ఇంటర్‌పోల్ ద్వారా రెడ్ కార్నర్ నోటీసులు కూడా జారీ చేయించారు. ప్రభాకర్‌రావు తప్పనిసరిగా విచారణకు హాజరుకావాల్సిందేనని లేకపోతే ఇంటర్‌పోల్ రెడ్‌కార్నర్ నోటీసు ద్వారా అమెరికా అధికారులతో మాట్లాడి ఆయనను స్వదేశానికి రప్పించే ప్రయత్నం చేస్తామని సిట్ అధికారులు పేర్కొన్నారు.

# ప్రశాంతంగా యూపీఎస్సి సివిల్ సర్వీస్ ప్రిలిమ్స్ పరీక్ష



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లాలోని వివిధ పరీక్షా కేంద్రాలలో నిర్వహించిన యూపీఎస్సి సివిల్ సర్వీస్ ప్రిలిమ్స్ పరీక్ష ఆదివారం ప్రశాంతంగా జరిగింది. 4141మంది అభ్యర్థులు పది పరీక్షా కేంద్రాలను కేటాయించగా ఉదయం 9:30 నుండి 11:30 గంటల వరకూ జరిగిన మొదటి సెషన్ పరీక్షకు 2435 మంది అభ్యర్థుల హాజరై పరీక్ష రాశారు. 1706మంది అభ్యర్థులు పరీక్షకు గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం 2:30 నుండి 4:30 గంటల వరకు జరిగిన రెండో సెషన్ పరీక్షకు 2422 మంది పరీక్ష రాశారు. 1719మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమినరీ పరీక్షలు నిర్వహిస్తున్న పలు పరీక్షా కేంద్రాలను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సందర్శించారు. వడ్డేపల్లి లోని పింగళి ప్రభుత్వ మహిళా కళాశాల, యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని పరీక్షా కేంద్రాలను సందర్శించి పరీక్ష తీరును పరిశీలించారు. పరీక్షా కేంద్రాలలోని ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్షల నిర్వహణకు తీసుకున్న చర్యల గురించి ఆయా పరీక్షా కేంద్రాలకు సంబంధించిన అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

# ఫార్మసీలో డాక్టరేట్ పొందిన ఎంపటి సమత

**హన్మకొండ జిల్లా జై బీమ్ న్యూస్**

కాకతీయ యూనివర్సిటీ ఫార్మసీ విభాగంలో సమతకు తన యొక్క పరిశోధన "ఏ ప్రాస్పెక్టివ్ స్టడీ ఆన్ రోల్ ఆఫ్ మెట్ ఫార్మిన్ అండ్ మయో అయోనిసిటాల్ ఇన్ మేనేజ్మెంట్ ఆఫ్ పాలిసిస్టిక్ ఒవేరియన్ సిండ్రోమ్" అనే అంశం పై తన యొక్క రీసెర్చ్ వర్క పూర్తి చేయడం జరిగింది. పేషంట్స్ పైన మందుల యొక్క పని తనాన్ని అబ్జర్వ్ చేయడం జరిగింది. సమతకు పిహెచ్ డి ఓపెన్ వైవ-వొస్ ను ఈ నెల 20న ఎక్స్టర్నల్ ఎగ్జామినర్ సమక్షంలో నిర్వహించి డీన్, ఫ్యాకల్టీ ఆఫ్ ఫార్మసీ- ఆచార్య గాదె సమ్మయ్య గారు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ కి రికమెండ్ చేశారు. ఎంపటి సమత తన పరిశోధనలో కనబరిచిన కృషికి ఫార్మసీ విభాగం లో డాక్టరేట్ ప్రధానం చేయడం జరింగింది. తన పరిశోధన ను ఆచార్య గాదె సమ్మయ్య, డీన్, ఫ్యాకల్టీ ఆఫ్ ఫార్మసీ పర్యవేక్షణలో పూర్తి చేసి 12 పబ్లికేషన్స్ ను వివిధ నేషనల్ అండ్ ఇంటర్నేషనల్ జర్నల్స్ లో సమత ప్రచురించారు. ఈ సందర్భంగా ఆచార్య గాదె సమ్మయ్య తన శిష్యురాలైన సమతను అభినందించి ఆశీర్వదించారు. ఆచార్య సమ్మయ్య వద్ద ఇప్పటి వరకు 9మంది పిహెచ్ డి పూర్తి చేశారు. 7 మంది పరిశోధన చేస్తున్నారు. ఆయనకు వివిధ నేషనల్ అండ్ ఇంటర్నేషనల్ జర్నల్స్ లో 85కు పైగా పబ్లికేషన్స్ ఉన్నాయి. ముఖ్యంగా సమత యొక్క డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ నీ పూర్తి చేయడానికి సైంటిఫిక్ నాలెడ్జిని, గైడెన్స్ ను అందించిన డాక్టర్ ఏ అనిత గైనకాలజిస్ట్, ఇన్ ఫెర్టిలిటీ స్పెషలిస్ట్, డాక్టర్ పి దీప గైనకాలజిస్ట్ అ సోసియేట్ ప్రొఫెసర్ గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ లు పూర్తి సహకారాన్ని సమత యొక్క డాక్టరేట్ పూర్తి చేయడానికి సహకరించారు. వారికి సమత హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



# తెలుగు నటుడు చిరంజీవికి దక్కిన అరుదైన గౌరవం

**థింక్ ట్యాంక్ బ్రిడ్జ్ ఇండియా జీవిత సాఫల్య పురస్కారాన్నిఅందుకున్న భారత నటుడు**



**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

లండన్‌కు చెందిన థింక్ ట్యాంక్ బ్రిడ్జ్ ఇండియా ఇటీవల మెగాస్టార్ చిరంజీవికి జీవిత సాఫల్య పురస్కారాన్ని ప్రదానం చేసింది. ఛారిటబుల్ ట్రస్టు ద్వారా 1.1 మిలియన్ యూనిట్లకు పైగా రక్తదానం చేసినందుకు, 15,000 కార్నియల్ మార్పిడి, కోవిడ్-19 సమయంలో 42 ఆక్సిజన్ బ్యాంకులను ఏర్పాటు చేసినందుకు, ఎయిడ్స్ అవగాహన, తదితర కార్యక్రమాలకు నాయకత్వం వహించినందుకు యూకే పార్లమెంట్లో ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు.

# "కీర్తన" సేవల్లో కీర్తి ప్రతిష్టలు

**ఆదర్శవంతమైన సేవలకు విలువనిస్తున్న క్రైస్తవ బిడ్డ**
**తల్లిదండ్రుల గౌరవ ప్రతిష్టలు పెంచుతుంది**
**సమాజ మార్గాన్ని సేవా మార్గంగా ఎంచుకుంది**
**సాంప్రదాయ జీవితంలో పుట్టినరోజు వేడుకలు**
**స్వశక్తిగా ఎదగాలనే ఆశయాన్ని స్వతహాగా బలపరుచుకుంటుంది**


**హన్మకొండ జై భీమ్ న్యూస్:-**




దైవభక్తి తల్లిదండ్రులు నేర్పించిన క్రమశిక్షణ వ్యక్తిగత జీవితంలో ఎంతటి ఉన్నత లక్ష్యాల నైనా సాధించగలమనే దృఢమైన సంకల్పం యువతి జీవితంలో వెలుగును నింపింది. ఒకవైపు నేటి యువత కొనసాగిస్తున్న జన్మదిన వేడుకలు అత్యంత ఖరీదుతో అధునాతన ఖర్చుతో కూడుకొని సమాజానికి సాంప్రదాయా లకు విరుద్ధమైన కార్యక్రమాలను చేపడుతుంటే క్రైస్తవ జీవితాన్ని కొనసాగిస్తున్న హన్మకొండకు చెందిన " కీర్తన" అనే యువతి తన పుట్టినరోజు సందర్భంగా చిన్న వయసులోనే పేద పిల్లలకు ఆహార పదార్థాలు పంపిణీ చేయిస్తూ వృద్ధాశ్రమంలో భోజన కార్యక్రమాలు ఏర్పాటు చేయించడం నేటి యువతకు ఆదర్శవంతంగా నిలిచిన కార్యక్రమం.ఆరు రోజుల క్రితం జరిగిన తన పుట్టినరోజు వేడుకల సందర్భంగా స్వయం శక్తి మహిళా సొసైటీ వృద్ధాశ్రమం వయోవృద్ధుల సహాయార్థం సొసైటీకి ఆర్థిక సహాయాన్ని అందించి వయోవృద్ధులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయించే విధంగా సహాయపడినట్లుగా స్వయం శక్తి మహిళా సొసైటీ సభ్యులు తెలిపారు.అధునాతన కాలంలో యువత ఏ విధంగా పుట్టిన రోజులు జరుపుకోవాలో విలువైన సమాచారాన్ని సందేశాన్ని సమాజానికి తెలియపరచిన క్రైస్తవ బిడ్డ "కీర్తన" ను స్వయంకృషి మహిళా వృద్ధాశ్రమం సొసైటీ అభినందించింది. వయోవృద్ధులకు సహాయపడాలనే ఆలోచన ప్రతి ఒక్కరికి రావాలని సొసైటీ సభ్యులు కోరినారు.ఈ వయోవృద్ధులకు నిర్వహించబడిన అన్నదాన కార్యక్రమంలో వృద్ధాశ్రమ సభ్యులు పాల్గొన్నారు.

# ట్రైన్ క్రింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**




జనగామ రైల్వే ఓవర్ బ్రిడ్జి సమీపంలో ఆదివారం ఉదయం 8:00 కంటే ముందు నష్కల్ రైల్వే స్టేషన్ సమీపంలో డౌన్ లైన్ పై గుర్తుతెలియని మగ వ్యక్తి వయస్సు అందాజా 30 సంవత్సరాలు, గుర్తుతెలియని ట్రైన్ కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు ఉన్నాడు. మృతుని దగ్గర ఎట్లాంటి గుర్తింపు కార్డులు గాని మొబైల్ ఫోన్ గాని లేదు. మృతుని ఒంటిపై నలుపు రంగు జీన్స్ ప్యాంట్, ఎరుపు రంగు టీ షర్ట్, పాయింట్ బెల్ట్ కి లవ్ అనే ఇంగ్లీష్ అక్షరాలు కలవు. మృతుని వివరాలు 8712568532 తెలిసినచో సంప్రదించగలరు. మృతదేహాన్ని జనగామ ప్రభుత్వాసుపత్రి మార్చురీ గదిలో భద్రపరచారని ఇన్స్పెక్టర్ నరేష్ తెలియజేశారు.

# కాజిపేట్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్‌గా పి వెంకన్న

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**




వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధి కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నూతన ఇన్స్ స్పెక్టర్ పి. వెంకన్న ఆదివారం రోజు బాధ్యతలు చేపట్టారు.

# సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో కొత్తగా 2ఎ గేటు

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**




సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో కొత్త ఏర్పాటు చేసిన 2ఏ గేట్‌తో పాటు జనరల్ టికెట్ల కౌంటర్లను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ స్టేషన్ నుంచి నిత్యం 2 లక్షల మందికి పైగా ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. కేంద్రం రూ.720 కోట్లతో స్టేషన్ ఆధునికీకరణ చేపడుతోంది. ప్రస్తుతం పాత భవనంలోని ప్రధాన ముఖద్వారం వైపు 3, 3ఏ గేట్లు, 5వ నంబరు, రేతిఫైల్ బస్‌స్టేషన్ వద్ద 1వ నంబరు, గణపతి ఆలయం సమీపంలో పార్కింగ్ కోసం నిర్మించిన భవనంలో 2వ నంబరు గేటు నుంచి, 10వ నంబరు ప్లాట్‌ఫాం వైపు రాకపోకలు సాగుతున్నాయి. ప్రధాన ప్రవేశద్వారం వైపు మిగిలిన కూల్చివేత పనులు చేపడితే అక్కడున్న 3, 3ఏ గేట్లనూ మూసివేయాలి. దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రవేశ ద్వారం సమీపంలో నిర్మించిన భవనంలో 2ఏ గేటును ఏర్పాటు చేశారు.